పత్రికా ప్రకటన

**ఎస్.ఏ.డి పై వంతెన పనుల వేగం పెంచాలి**

వియంఆర్డీఏ ఛైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రాజు

వియంఆర్డీఏ, ఆగష్టు 29: ఎన్ఏడి వద్ద చేపడుతున్న పై వంతెన పనులను వేగంగా జరిగేలా చూడాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని వియంఆర్డీఏ ఛైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రాజు ఆదేశించారు. గురువారం వియంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి ఫ్లై ఓవర్ పనులను తనిఖీ చేశారు. మర్రిపాలెం, ఎయిర్పోర్టు, ఆర్ అండ్ బి, గోపాలపట్నం వైపు నిర్మాణం లో ఉన్న పనులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాంకేతిక సమస్యలను అధిగమించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదార్లను ఆదేశించారు. ఇంజినీర్లు కూడా ప్రతి రోజు హాజరై పనుల తీరును పరిశీలించి అనుకున్న గడువు లోగా పూర్తి చేసేలా సమన్వయం తో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యలయం నుండి కూడా ఈ వంతెన పనులపై ఆరా తీస్తున్నారని, పార్లమెంట్ సభ్యులు విజయ సాయి రెడ్డి వంతెన పురోగతి పై నివేదిక నివ్వాలని కోరారని అన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ వంతెన వారి అవసరాలను తీర్చేలా , వారికి నమ్మకం కలిగేలా సత్వరమే పూర్తి చేయగలమనే విశ్వాసం ఉందని, మా నమ్మకాన్ని నిలబెట్టాలని అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. ఇంతవరకు 38 శాతం పనులు పూర్తయ్యాయని, చిన్న చిన్న అవాంతరాలు ఉంటే జీవీఎంసీ కమిషనర్, పోలీసు శాఖలతో మాట్లాడతామని, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు వివరించాలని అన్నారు. రైల్వే నుండి అదనపు ఆర్.ఓ.బి అనుమతులు, ట్రాఫిక్ డైవెర్షన్, సోయిల్ ఇన్వెస్టిగేషన్ , మర్రిపాలెం, గోపాలపట్నం సర్విస్ రోడ్ వలన కొంత ఆలస్యం జరుగుతోందని గుత్తేదార్లు తెలిపేరు. వీటిని అధిగమించి ఏప్రిల్ 2020 నాటికి వంతెన పనులు పూర్తి చేస్తామని ఏజెన్సీ హామీ ఇచ్చారు.

మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వర రావు గుత్తేదార్లతో మాట్లాడుతూ చేపట్టవలసిన పనుల చార్ట్ ను తయారు చేసుకుని ఏ రోజు ఎంతవరకు జరగాలి, ఎంతవరకు జరిగాయి అనే విషయాన్ని ప్రతి రోజు సైట్ లో సమీక్షించుకుని, వారానికొసారి తనకు వివరించాలని అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎక్కువగా పనులు జరిగేలా చూడాలని, తను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. ఇంజినీర్లు ప్రతి రోజు సైట్ ఇన్స్పెక్షన్ చేయాలని , ఏదైనా సమస్య ఉంటే తన దృష్టి కి తేవాలని, ప్రతి పనికి టైమ్ బౌండ్ పెట్టుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో మళ్ళా విజయ ప్రసాద్, వి ఏం ఆర్ డి ఏస్. ఈ రామ్మోహన్ రావు, ఈఈ సతీశ్ చంద్ర, , పోలీసు అధికారులు, వార్డ్ సభ్యులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ


S R T C
LODGE


Apollo
Cancer
Hospital